## కథ

# వ్యసనం

డా.కొలారి వాణీ చలపతిరావు

ఆఫీసు నుంచి ఇంటికెళ్తూ దారిలో యుగంధర్ ఇల్లు కనపడగానే నా కాళ్ళు ఠక్కున ఆగిపోయాయి. 'అప్పుడే ఇంటికెళ్ళి ఏం చేయాలి. నీలిమ కూడా ఊరికెళ్ళింది' అన్న ఆలోచన రాగానే గేటు తీసుకుని లోపలికి వెళ్ళాను. ఇంటి ముందు పోర్టికోలో కారు ఉంది..అంటే యుగంధర్ ఇంట్లోనే ఉన్నాడు. మంచి కాలక్షేపం' అనుకున్నాను.

మా రెండు కుటుంబాల మధ్య సాన్నిహిత్యం ఉంది. చనువు ఉంది. ఒక రకమైన దగ్గరితనం ఉంది. యుగంధర్ భార్య మాలిని, నా భార్య నీలిమ అప్పుడప్పుడూ సినిమాలకు, షాపింగ్‌లకు కూడా వెళుతూ ఉంటారు. గంటల తరబడి ఫోన్‌లో హస్కు కొడుతూ ఉంటారు. మేము నలుగురం లంచ్‌లోనో, డిన్నర్‌లోనో కలుసుకున్నప్పుడు ఎక్కడెక్కడి కబుర్లో మా సంభాషణలో దొర్లిపోతూ ఉంటాయి. కాకుంటే ఒక్క విషయంలోనే కాస్తంత తేడా. యుగంధర్ కుటుంబం రిచ్ ప్లస్ సోఫిస్టికేటెడ్. మాది మధ్యతరగతి కుటుంబం. ఎవరి జీవన విధానం వారిదే కనుక అదెప్పుడూ మా మైత్రికి ఆటంకం కాలేదు. యుగంధర్ ఆస్తిపరుడైనా సింపుల్ జీవితాన్నే ఇష్టపడతాడు, మాలిని మాత్రం లేడీస్ క్లబ్బులు, కిట్టీపార్టీలు అంటూ కాస్తంత మోడ్రన్ లైఫ్‌ను ఇష్టపడుతుంది. 'ఇష్టపడుతుంది' అనటం కన్నా చిన్నప్పటి నుంచీ అలాంటి వాతావరణంలో పుట్టి పెరిగింది గనుక 'ఆ లైఫ్ ఆమెకు అలవాటైన లైఫ్' అనడం సరిగా ఉంటుంది. ఎప్పుడూ నోములు, వ్రతాలు, పేరంటాలు అంటూ హడావుడి పడిపోయే మా ఆవిడ; కారులో షికార్లు, మోడ్రన్ డ్రస్సులు, బాల్‌రూమ్ డాన్సులు ఇష్టపడే మాలినిల మధ్య స్నేహం మాత్రం అందరికీ ఆశ్చర్యార్థకం, ప్రశ్నార్థకమే! ఎవరి లైఫ్‌స్టయిల్ వారిదే అయినా..ఇద్దరూ కలిసినప్పుడు, మాట్లాడుకునేటప్పుడు మాత్రం సన్నిహితంగా ఉంటారు. ఆప్యాయంగా వుంటారు. ఒకరినొకరు ప్రశ్నించుకోకపోవటం, విమర్శించుకోకపోవటం ఇద్దరి సంస్కారాలకూ ఓ ఎగ్జాంపుల్.

కాలింగ్‌బెల్ కొడదామని అనుకుంటున్న సమయంలో తలుపు ఓర వాకిలిగా తీసి ఉండటం కనిపించి, 'వీధి తలుపేయటం మర్చిపోయినట్టున్నారు..ఏ దొంగ అయినా లోపలికి జొరబడితే?' అనుకుంటూ తలుపు తీసుకుని లోపలికి వెళ్ళి మళ్ళీ వెంటనే బోల్ట్ పెట్టేసాను.

"యుగంధర్" పిలిచాను.

జవాబు రాలేదు. మళ్ళీ పిలిచాను. మళ్ళీ జవాబు రాలేదు. అలా పిలుచుకుంటూ ఒక్కొక్క గదీ దాటుతూ లోపలికి వెళ్ళాను. కొత్తలో ఎప్పుడొచ్చినా డ్రాయింగ్ రూమ్‌లోనే ఆగిపోయి అక్కడే మిత్రుడి కోసం ఎదురుచూస్తూ కూర్చునే వాడ్ని.

"పరాయివాడిలా, విజిటర్‌లా అక్కడే ఉండిపోయావేంటి కరుణాకర్! లోపలికి రా..నో ఫార్మాలిటీస్. ఈ ఇల్లంతా నీదే..నీకు ఫుల్ ఫ్రీడమ్ వుంది" అంటూ చెయ్యి పట్టుకుని లోపలికి తీసుకెళ్ళేవాడు. దాంతో అప్పటినుంచీ సంధించి వదిలిన బాణంలా సీదా ఇంట్లోకి దూసుకెళ్ళడం అలవాటయిపోయింది.

"యుగంధర్!"

మళ్ళీ నో రిప్లయ్..'నిద్రపోతున్నాడేమో..ఈ టైమ్‌లో ఏం నిద్ర?' అనుకుంటూ బెడ్‌రూమ్‌లోకి తొంగి చూసాను.

అక్కడ యుగంధర్ లేడు. విశాలమైన మెత్తటి తెల్లటి డన్‌లప్ పరుపుమీద అతని భార్య మాలిని బోర్లాపడుకుని కాళ్ళు సగం వరకు మడిచి విలాసంగా ఊపుతూ...దిండుమీద పేకముక్కలు పరుచుకుని ఒక్కతే ఆడుకుంటోంది. నైటీలో పడుకుని ఉండటం వల్ల, పైన ఆచ్ఛాదన లేకపోవటం వల్ల నెక్‌లోనెక్ అయి ఆమె అర్థనగ్న వక్షస్థలం అనుకోకుండా..అదాటున నా కంటపడింది. ఉలిక్కిపడి, చటుక్కున కాలు వెనక్కు తీసుకున్నాను నేను. 'అయ్యయ్యో! ఎంత పొరపాటు జరిగింది. ఎంత తప్పుచేసాను అనాలోచితంగా ఇలా లోపలికి వచ్చి? యుగంధర్ ఉన్నాడో లేడో ముందు చూసుకోవద్దా? ఉన్నా భార్యాభర్తలు ఏకాంతంలో కూడా ఉండి వుండవచ్చు కదా..ఈ ఆలోచన లోపలి గదుల్లోకి అడుగుపెట్టేముందు ఎందుకు రాలేదు నాకు? ఇంటి యజమాని చనువు ఇచ్చినా..నా సంస్కారం మాత్రం పనిచేయవద్దా?' అనుకుంటూ మనసును మెలిపెట్టే బాధతో చాలాసేపు అలా పశ్చాత్తాప పడిపోయాను. 'మాలిన నన్ను చూసి వుంటుందా? ఒకవేళ చూసి వుంటే నన్ను గురించి ఎంత చెడుగా అనుకుని వుంటుంది?' అని అనుకుంటూ వుండగానే 'కరుణాకర్‌గారూ! రండి..రండి!' అంటూ తీయటి కంఠంతో నన్ను మాలిని పిలిపించింది. వెనక్కు పడ్డ నా అడుగు తప్పనిసరి పరిస్థితిలో మళ్ళీ ముందుకుపడి, బెడ్‌రూమ్ ముందు నిల్చింది. అప్పటికే ఆమె సర్దుకుని కూర్చుంది. తను అలా రావటం ఆమెకు కోపం తెప్పించిన దాఖలాలేవీ ఆమె ముఖంలో కనిపించ లేదు. పైగా ఆనందిస్తున్నట్టుగా కనిపించింది.

"రండి..రండి! ఇందాకటి నుంచీ బోర్‌కొట్టి ఛస్తున్నాను. మొత్తానికి కరక్ట్ టైమ్‌కు వచ్చారు. మీకు కార్డ్స్ ఆడటం వచ్చు కదా..రండి..ఇలా కూర్చోండి ఆడుకుందాం!" అంటూ తను మంచం మీద కూర్చుని నాకు కుర్చీ చూపించి మధ్యలో టీపాయ్ పెట్టేసింది. వెళ్లాలా వద్దా అని సంశయిస్తూనే గదిలోకి అడుగుపెట్టాను.

"ఎప్పుడో చిన్నప్పుడు ఆడేవాడ్ని రమ్మీ..మర్చిపోయినట్లయిపోయింది. కనుక నేను ఓడిపోవటం ఖాయం!" అన్నాను చిరునవ్వుతో.

"ఏమో..ఎవరం గెలుస్తామో? ఎలా చెప్పగలం? ఆడిచూద్దాం" అంది చకచకా పేకముక్కలు కలుపుతూ.

"ఆడదాం పట్టండి..పోయేదేముంది?" అన్నాను ఓ పక్క కుర్చీలో కూర్చుంటూనే మరోపక్క చెయితిరిగిన పనిలా వేగంగా ఆమె ముక్కలు కలుపుతున్న తీరుచూస్తూ.

"ఆ పప్పులుడకవు..పందెం పెట్టందే ఆటలో మజా ఉండదు. ఇదిగో నేను వెయ్యి రూపాయలు పెడుతున్నాను. మీరూ పెట్టండి ఎంతో కొంత" అంది.

నేను పర్స్ బయటికి తీసి "నా దగ్గర అన్ని లేవు..నాలుగొందలు మాత్రం ఉన్నాయి" అన్నాను.

"అవే పెట్టండి..చాలు! నా వెయ్యి రూపాయలు మీకే వచ్చేస్తాయేమో..ఎలా చెప్పగలం?" అంది మాలిని తమాషాగా భుజాలు ఎగరేస్తూ.

ఆట మొదలయింది. రెండాటలు, మూడాటలు అయ్యేసరికి ఆటలో ఇద్దరికీ మజా వచ్చింది. మొదట్లో నా డబ్బులు మూడొందల వరకూ పోయి..ఆ తరువాత మెల్లగా యాభై, వంద, నూట యాభై ఇలా రావటం మొదలై అప్పటికి ఆరు వందల వరకూ గెలుచుకున్నాను. దాదాపు ప్రతిరోజూ క్లబ్బులో పేకాట ఆడే అనుభవం ఆమెది. నాకేమో అలవాటు లేని ఆట. అయినా చిన్ని చిన్ని టెక్నిక్స్ ఉపయోగించి ఆట గెలుస్తున్నాను.

"మా లేడీస్ క్లబ్బుల్లో ఎప్పుడూ నాదే పై చేయి. నా చేతిలో ఓడిపోయిన వాళ్ళంతా నాకు 'ఎక్స్‌పర్ట్'

అని పేరు పెట్టారు. ఈరోజు ఇన్నిసార్లు ఓడిపోవడం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎంతయినా మీరు తెలివిగలవారు" అంది మాలిని నన్ను మెచ్చుకుంటూ.

ఉన్నట్టుండి.."అయ్యో! సారీ! ఆట ధ్యాసలో మిమ్మల్ని ఏమన్నా తీసుకుంటారా అని కూడా అడగలేదు. పైగా ఆఫీసునుంచి వస్తున్నట్టున్నారు..కాఫీ..టీ?" అని అడిగింది.

"నో! నో! థాంక్యూ" అన్నాను మర్యాదగా.

"మా ఇంట్లో మీకు మొహమాటమేంటి? పోనీ యుగంధర్ షెల్ఫ్ నుంచి మీరే మీకు కావాల్సిన డ్రింక్ తీసుకోండి" అంది.


ఆ ఆఫర్ నన్ను ఆశ్చర్యపరిచింది. కాస్మోపాలిటన్ కల్చర్‌లో హాట్ డ్రింక్స్..కూల్‌డ్రింక్స్‌లా చాలా కామన్! బీర్ అయితే మరీ మంచినీళ్ళప్రాయం. నేను ఎప్పుడు ఆ ఇంటికి వచ్చినా యుగంధర్ నాకు డ్రింక్ ఆఫర్ చేస్తాడని మాలినికి తెల్సు. నా అలవాటు తెలిసింది గనుక, 'కుటుంబ మిత్రుడు' అనే చనువు చేత అలా అని ఉంటుంది. అయినా నేను తీసుకోకూడదు. ఓ స్త్రీ..ఆమె భర్త ఇంట్లో లేనప్పుడు పరాయి మగవాడినయిన నాకు డ్రింక్ ఆఫర్ చేస్తుంటే నేను తీసుకోకూడదు అని నిశ్చయించుకోగానే 'వద్దు..వద్దు' అన్నాను. అయినా మాలిని వినిపించుకోలేదు. నాకు, యుగంధర్‌కు ఇద్దరికీ కామన్‌గా ఇష్టమైన విస్కీ ఒకటి తనే కలుపుకొచ్చి నా ముందర టీపాయ్ మీద పెట్టింది. అది చూడగానే ఇక నా మనసు వశం తప్పింది. మరోసారి నా నోటి నుంచి 'వద్దు' అనే మాట రాలేదు. ఏదో ఒకటి అనాలి గనుక "కంపెనీ లేకుండా తాగే అలవాటు లేదు" అన్నాను నాలో నేను మాట్లాడుకుంటున్నట్టుగా.

"నేను ఇస్తున్నాను కదా..కాకుంటే డ్రింకులు వేరు వేరు అంతే" అంది మాలిని అక్కడే బాటిల్‌లో వున్న వేయించిన జీడిపప్పును తెచ్చి ముందు పెడ్తూ. ఇక ఆ తర్వాత సభ్యత, సంస్కారం, ఉచితానుచితం ఇవేవీ నాకు గుర్తుకు రాలేదు. ఇష్టమైన డ్రింక్‌ను సిప్ చేస్తూ కూర్చున్నాను. ఒక్కొక్క చుక్కా గొంతులోకి జారుతుంటే నా ఆటలోనూ హుషారు పెరిగి...మాటి మాటికీ నేనే గెలవటం మొదలుపెట్టాను. దాంతో మాలిని ముఖం కళ తప్పింది. చిన్నబోయిన ఆ ముఖాన్ని చూసి నేను సహించలేకపోయాను. మాలిని అందంగా ఉంటుంది. నవ్వితే అందమైన ఆమె పలువరస ఎర్రటి లిప్‌స్టిక్ పెదవుల మధ్య నుంచి దానిమ్మ గింజల్లా మెరుస్తూ ఉంటుంది. అలాంటిది- ఆట ఓడిపోవటంతో పెదవులు బిగించి, ముఖం ముడుచుకుని, ఎలాగయినా ఆట గెలవాలనే ఏకాగ్రతలో సీరియస్‌గా వుండటం నాకు నచ్చలేదు. అందుకే- ఈసారి కావాలని నేనే ఆట ఓడిపోయాను.

తనంతట తనే గెలిచాననే భ్రమలో అందంగా నవ్వింది మాలిని.

'హమ్మయ్య' అనుకున్నాను.

మా రెండు కుటుంబాల మధ్యా వున్న సాన్నిహిత్యం, తరచూ రాకపోకలు, చనువు వీటి మూలంగానో ఏమో మాలిని అంటే నాలో గౌరవం, ఇష్టం, అభిమానం ఉన్నాయని అప్పుడే నాకూ తెలిసింది.



అందుకే ఆమెకు చిన్న కష్టమొచ్చినా, మనసు నొచ్చుకున్నా నాకు నచ్చటం లేదు. 'మనసు బంధాలు చాలా విచిత్రంగా ఉంటాయి' అనుకుంటూ ఉండగా అకస్మాత్తుగా మేము కూర్చున్న బెడ్‌రూమ్ కిటికీలో నుంచి తొంగిచూస్తూ "మాలినీ!" అని గట్టిగా కేకేసాడు యుగంధర్. ఉలిక్కిపడ్డాం ఇద్దరం ఒకేసారి.

"అరే..మీరా? ఎప్పుడొచ్చారు!" అంటూ మంచం మీద నుంచి ఒక్క జంప్ చేసి డోర్ గడియ తీయటానికి వెళ్ళింది మాలిని.

'నేను మాలిని బెడ్‌రూమ్‌లో ఉండటం, లోపలి నుంచి గడియపెట్టి ఉండటం, యుగంధర్ కిటికీలో నుంచి తొంగిచూస్తూ పిలవడం' ఆ సీనంతా ఒక్కసారిగా మళ్ళీ నా కళ్ళముందు కనబడి నన్ను సిగ్గుపడేలా చేసింది. యుగంధర్ లోపలికి వచ్చేసరికి చటుక్కున డ్రింక్ గ్లాస్, జీడిపప్పులున్న ప్లేటు తీసి దూరంగా అలమారాలో పెట్టాను. నాలోని అపరాధ భావం నాకు తెలియకుండానే నాతో అలా చేయించింది. కిటికీలోనుంచి వాటిని ఆల్రెడీ యుగంధర్ చూసే ఉంటాడు. ఒక్క చూపులోనే అక్కడి సీన్ అంతా అతని కళ్ళకు కనబడి వుంటుంది. అతను ఇంట్లో లేని సమయంలో నేను అతని భార్యతో..అదే బెడ్‌రూమ్‌లో కూర్చుని పేకాడుతూ పైగా డ్రింక్ కూడా చేస్తూ ఉండటం చూసి అతను ఏమనుకొని ఉంటాడు? అనుకోవటం ఏమిటి..గుండె బద్దలై వుంటుంది. కోపం కట్టలు తెంచుకుని వుంటుంది. నా మీద, మాలిని మీద అనుమానంతో జుగుప్స కలిగి ఉంటుంది' నా మనసులో ఏవేవో ఆలోచనలు, భయాలు!

ఇంతలో యుగంధర్ బయటి నుంచి బూట్లు టక..టక..లాడించుకుంటూ లోపలికి వచ్చి ఓ

## విద్యాబాలన్ తీరు

బాలీవుడ్‌లో బిజీ నటి విద్యాబాలన్ వేసే వేషాలన్నీ చిన్న చిన్న పాత్రలే వుంటున్నాయి. ఆ మాటే ఆమెతో అంటే- 'నేను ధరించే పాత్ర చిన్నదయితే మాత్రం ఏంటి? దానికి ఎంతో ప్రాముఖ్యం వుంటుంది. నా గుర్తింపు నాకు వస్తుంది' అంటుంది. అంతేకాదు, తన గురించి వచ్చే పుకార్లను అస్సలు పట్టించుకోనంటుంది విద్యాబాలన్. అయినా పుకార్లు తావు లేని విధంగా ముక్కుసూటిగా మాట్లాడడం తన పద్ధతి అని చెబుతుంది విద్య.

ఫార్మాలిటీగా 'హలో కరుణాకర్!' అని నన్ను పలుకరించి, 'నేను త్వరగా వెళ్ళాలి..అర్జంట్!' అంటూ కప్‌బోర్డ్ తెరిచి చకచకా రెండు సూట్లు అందులో వేసుకుని..లాకర్‌లో నుంచి డబ్బులు, క్రెడిట్ కార్డ్‌లు తీసి పర్స్‌లో పెట్టుకుని "వస్తాను. నాకు ఫ్లయిట్‌కి టైమ్ అవుతోంది. బై కరుణాకర్ మళ్ళీ కలుద్దాం" అంటూ వచ్చినంత వేగంగా బయటికి వెళ్ళిపోయాడు.

అదంతా చూస్తూ మధ్య హాల్లో వున్న నేను నిశ్చేష్టుడనై బొమ్మలా అలాగే నిల్చుండిపోయాను. మాలిని నార్మల్‌గానే ఉంది గానీ..నాకెందుకో ఆమె ముఖం వంక చూస్తుంటే ఆమె అలా ఉన్నట్టు కనబడటం కోసం నటిస్తున్నట్టుగా అనిపించింది.

"ఆయన చాలాసార్లు కాలింగ్ బెల్ కొట్టారట. ఆట ధ్యాసలో మనకు వినిపించలేదు. అందుకే ఇంటి వెనక్కు వచ్చి కిటికీలో నుంచి పిలిచారు" అంది ఎవరికో సంజాయిషీ ఇస్తున్నట్టుగా.

"యుగంధర్ ఇంట్లో ఉన్నాడనుకుని లోపలికి వచ్చాను నేను. కారు పోర్టికోలో ఉండటంతో అలా అనుకున్నాను. లోపలికి వచ్చాక అసంకల్పితంగా నేనే గడియపెట్టినట్టున్నాను" అన్నాను నేనూ



సంజాయిషీ ఇస్తూ.

ఇద్దరి మనసుల్లోనూ ఒకే ఆలోచన. ఒకే సందేహం ఉంది. 'యుగంధర్ మమ్మల్నిద్దరినీ అలా చూసి ఏమనుకున్నాడో' అని. అనుమానం వచ్చి ఉంటుందా? ఎందుకలా హడావుడీగా వెళ్ళిపోయాడు. మనసు విరిగే అలా ప్రవర్తించి ఉంటాడా? నిజంగా అతని మనసులో అనుమానమే వచ్చి ఉంటే ఇప్పుడేం చేయటం?' అన్నవే ఆ ఆలోచనలు.

నాకెందుకో ఇంక ఒక్కక్షణం కూడా అక్కడ ఉండబుద్ధి కాలేదు.

"వస్తాను..మాలినీ.." అంటూ బయటికి వచ్చిన నాకు చీకటి కూడా పడిపోవటం, స్ట్రీట్‌లైట్స్ వెలుగుతుండటం చూసి ఠక్కున వాచీ చూసుకున్నాను.

"అయ్యో! అప్పుడే ఏడయింది..టైము కూడా తెలియలేదు లోపలుంటే" అన్నాను.

"నాకూ అంతే!" అంది మాలిని చిన్నబోయిన ముఖంతో.

మా ఇద్దరి ముఖాలూ మ్లానమై ఉన్న సంగతి ఇద్దరం గ్రహించాం. నేను బయటికి రాగానే 'ఉంటాను' అంటూ తను లోపలికి వెళ్ళి తలుపేసుకుంది మాలిని.

పాపం! మాలినికి ఈరోజంతా మనశ్శాంతి ఉండదు. మగవాడినయిన నాకే ఇలా ఉంటే తను ఆడది..అందులోనూ అతని భార్య. ఇంకెలా ఉండాలి?' అనుకున్నాను జాలిగా.

'ఒక్కొక్కరోజు అనుకోకుండా ఎందుకిలాంటి సంఘటనలు జరుగుతాయో తెలియదు! ఛ! ఛ! బ్యాడ్ డే!' అనుకుంటూ ఇంటి ముఖం పట్టాను.

ooo

ఆ సంఘటన జరిగి మూడు రోజులయింది.

నేను మానసికంగా నరకయాతనను అనుభవిస్తున్నాను ఆ మూడు రోజుల నుంచీ.

నిజానికి నా మనసులో మాలిని పట్ల ఎలాంటి దురాలోచనా లేదు. స్నేహభావం, అభిమానం, ఆప్యాయత తప్ప ఆమె మీద మోహం, కామం లాంటివేమీ లేవు. కానీ అది నాకు నా మనసుకు తెలుసు. యుగంధర్‌కు ఎలా తెలుస్తుంది?

నేరస్థుడు చేసిన నేరాన్ని కళ్ళారా ఎవ్వరూ చూడరు. కళ్ళముందు పెట్టిన సాక్ష్యాధారాలను బట్టే అతడు నేరస్థుడు అవునో కాదో నిరూపిస్తారు. నా విషయం, మాలిని విషయంలో తప్పేమీలేకపో

యినా..ఏదో తప్పుడు భావం మా మధ్య ఉందనటానికి సాక్ష్యాలుగా మూసిన తలుపులు, బెడ్‌రూమ్‌లో ఏకాంతం, డ్రింక్ చేసిన గ్లాసు, పేకాట...ఇవన్నీ చాలు యుగంధర్ దృష్టిలో తనను, మాలినిని నేరస్థులుగా నిలబెట్టడానికి. నా మనసు నిప్పుల కుంపటిలా ఉంది. పొయ్యిమీద కుతకుత ఉడుకుతున్న అన్నం గిన్నెలా ఉంది.

నా బాధను షేర్ చేసుకోవటానికి నా భార్య నీలిమ కూడా ఇంట్లో లేదు. ఆమె లేనిచోటు ఈ మూడు రోజులుగా నాకు స్పష్టంగా తెలిసివస్తోంది. తనకు నేనంటే ఎంత ఇష్టం. ఎంత ప్రేమ. ఎంత నమ్మకం! హరిహరాదులే దిగి వచ్చి నా మీద ఒక్క చాడీ చెప్పినా ఆమె నమ్మదు. ఇప్పుడు యుగంధర్ కోపంతో, కచ్చెతో నా మీద ఏమయినా చెబితే నమ్ముతుందా? ఎలా రియాక్ట్ అవుతుంది? అనుకుంటూ ఉండగానే నా ఆలోచనలు మరోవైపు మళ్ళాయి. ఇంతవరకూ యుగంధర్ గురించి నాకేమీ తెలియదు. ఎలా ఉన్నట్టు? అతను ఊరునుంచి వచ్చి వుంటాడా? మాలినిని నానా మాటలతో బాధపెట్టి వుంటాడా? మాలిని ఎలా ఉంది? మూడు రోజులుగా ఆ ఇంటివైపు వెళ్ళలేదు. ఫోన్ చేయలేదు. ఏం చేయాలన్నా ఏదో సంకోచం. బిడియం, అపరాధభావం- అని ఆలోచిస్తుండగా నరాలు తెగే ఆ టెన్షన్, ఆ సస్పెన్స్ ఆ ఉత్కంఠ ఇక భరించలేనని అనిపించి 'ఏదయితే అదికానీ' అనే తెగింపుతో యుగంధర్ ఇంటికి ఫోన్ చేసాను.

"హలో.." అది మాలిని గొంతు!

నూతిలో నుంచి వస్తున్నట్టుగా ఉంది.

ఎన్నాళ్ళుగానో అన్నం, నీళ్ళు లేక నీరసించిపోయి నట్లుగా ఉంది.

"మాలినీ! నేను కరుణాకర్‌ని! బాగున్నావా?"

"ఆ! ఆ!"

"యుగంధర్ ఊరినుంచి వచ్చాడా?"

"ఇంకా రాలేదు. ఫోన్ కూడా చేయలేదు. ఒకటి రెండుసార్లు నేనే ఫోన్ చేస్తే..చాలా బిజీగా ఉన్నానంటూ హడావుడిగా మాట్లాడి పెట్టేసారు" గొంతులో ఏదో అడ్డం పడినట్టు ఆగి ఆగి మాట్లాడుతూ అంది మాలిని. ఆ మాట్లాడే పద్ధతి, ఆ గొంతులోని విచారం ఆమె మానసిక స్థితిని పట్టిచ్చాయి నాకు.

'మాలిని చాలా టెన్షన్ ఉంది. వత్తిడికి గురవుతోంది' అనుకున్నాను. దీనికంతా నేనే కారణం!

ఆరోజు అంత చొరవగా వాళ్ళ బెడ్‌రూమ్ వరకూ వెళ్ళటమే తప్పు. వెళ్ళినా మాలిని పిలవగానే అలా పేకాటకు కూర్చోవటం మరీ తప్పు.

తనకు తెలియకపోయినా..నాకయినా ఒంటరిగా ఉన్న స్త్రీ దగ్గర ఒక పరాయి పురుషుడు కూర్చోవటం తప్పన్న ఆలోచన వచ్చి వుండాల్సింది. అన్నింటికన్నా పెద్ద తప్పు ఆమె డ్రింక్ ఆఫర్ చేస్తే తీసుకోవడం!

మాలిని ఎంత మోడర్న్ లేడీ అయినా ఒక భారత స్త్రీ మనస్తత్వం ఆమెలో ఉంది. భర్త విషయం వచ్చేసరికి ఎలాంటి స్త్రీ అయినా సెంటిమెంటల్‌గా మారిపోతుంది. తన సంసారం ఎక్కడ చిక్కుల్లో పడుతుందో నన్న ఆందోళన, భయం ఏమాత్రం కలతలొచ్చినా ఆమె మనసులో ప్రవేశిస్తాయి అనిపించగానే ఈ ఆలోచనలన్నీ నాకు అప్పుడు ఎందుకు రాలేదు అని నన్ను నేనే నిందించుకున్నాను.

"కరుణాకర్‌గారూ!" అంతసేపు నేను నిశ్శబ్దంగా ఉండేసరికి లైన్‌లో ఉన్నానో లేదో అనే అనుమానంతో పిలిచింది మాలిని.

"ఆ! చెప్పు..మాలినీ!"

"మీరేమీ అనుకోకుంటే..ఒక విషయాన్ని మీతో షేర్ చేసుకోవాలని అనుకుంటున్నాను"

"ష్యూర్.."

"ఆరోజు మన ఇద్దరినీ అలా బెడ్‌రూమ్‌లో చూసారు కదా యుగంధర్! ఏమయినా అనుకొని ఉంటాడంటారా? మన మనస్సుల్లో ఎలాంటి దురాలోచనలూ లేవని మీకు తెల్సు నాకు తెల్సు! కానీ యుగంధర్‌కి తెలియదు కదా! మనం కూర్చున్న ప్లేస్, స్థితి, సమయం, ఏకాంతం చూసి ఆయన మరోలా అనుకుని ఉంటే? రెండురోజుల నుంచీ నాకు మనశ్శాంతి లేదండీ! దానికి తోడు అక్కడెక్కడో దూరంగా ఉన్న యుగంధర్ యాటిట్యూడ్ కూడా ఆయన మన గురించి బ్యాడ్‌గా అనుకుంటున్నట్టుగానే ఉంది" అంది మాలిని చెప్పలేక చెబుతున్నట్టుగా ఒక్కొక్క మాటనే మెల్లిగా అతి కష్టం మీద చెబుతూ.

నాకు విపరీతమయిన జాలేసింది మాలిని మీద.

ఎప్పుడూ యాక్టివ్‌గా 'నాకెవరూ ఎదురులేరన్నట్టు' దీటుగా ఉండే మాలిని ఇప్పుడు ఓ బేలలా, నిస్సహాయురాలిలా రాబోయే అపవాదును తలుచుకుని బాధపడుతుంటే నా మనసు విలవిలలాడిపోయింది. ఏమనాలో, ఆమెను ఎలా నెమ్మది పరచాలో అర్థంగాక "ఇదంతా నా మూలంగానే" అన్నాను.

"కాదు..కాదు! నా మూలంగానే. పేకాట అనే వ్యసనం నాలో ఉంది చూడండి అదే ఇంత పని చేసింది. కార్డ్స్ ముందేసుకుని కూర్చున్నానంటే నాకే



## తెలివైన శ్రియ

రజనీకాంత్ హీరోగా నటించిన 'శివాజీ' సినిమాలో హీరోయిన్ శ్రియ అయితే అందులో ఓ ఐటమ్ నంబర్ చేసింది నయనతార. ఇప్పుడు నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న 'తులసి'లో శ్రియ ఐటమ్ నంబర్ చేయడం విశేషంగా చెప్పుకుంటున్నారు సినీజనాలు. వెంకటేష్‌తో కలిసి ఈ సినిమాలో స్టెప్పులేస్తున్న శ్రియ 'శివాజీ' సినిమా విజయం తర్వాత తమిళంలో అవకాశాలు వచ్చిపడుతున్నా సినిమాల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరిస్తోందిట.

ప్రపంచం తెలీదు. సరైన ప్రత్యర్థి దొరికాడంటే ఇంక అదో విధమైన పిచ్చిలో పడిపోతాను. అందుకే అంటారు వ్యసనం కొంపముంచుతుందని..మగ వాడి వ్యసనమే అంత ప్రమాదకారి అయితే ఇంక ఆడది వ్యసనపరురాలయితే అదెంత ప్రమాదమో అన్నదానికి ఈ సంఘటనే ఒక ఉదాహరణ" అంది మాలిని.

ఆ మాటలు నన్ను నేనూ పరిశీలించుకునేలా, పరీక్షకు పెట్టుకునేలా చేసాయి. ఆ పరీక్ష తర్వాత నిజాయితీగా ఆమె ముందు నేనూ నా తప్పును ఒప్పుకున్నాను.

"నాలోనూ ఉందిగా తాగుడు అనే వ్యసనం! ఆ వ్యసనం ఇది పరాయి ఇల్లు, నేను ఉన్నది పరాయి స్త్రీ దగ్గర అనే విచక్షణను కూడా నాలో చంపేసింది చూడు..అందుకు నన్ను నేను నిందించుకోవాలి!" అన్నాను మనస్ఫూర్తిగా.

"ఆట డ్రింకు రెండూ ఆఫర్ చేసింది నేనేగా..పొర పాటు నాదే"

"పొరపాటు ఇద్దరిదీ..కనుక రేపు రాబోయే అప నిందను ఇద్దరం అనుభవించాలి. యుగంధర్‌ను ఎలా ఫేస్ చేయాలో నాకు అర్థం కావటం లేదు..'మిత్రద్రోహి అని, నమ్మక ద్రోహి' అని నన్ను ఎంతగా తిట్టుకుంటున్నాడో! వాడు ఊరినుంచి వస్తున్నాడంటే నాకు భయంగా ఉంది"

"నాకయితే పై ప్రాణాలు పైనే పోతున్నాయి. ఆయనకి నేనంటే ఎంత ప్రేమ, ఎంత గౌరవం! ఇప్పుడవన్నీ క్షణంలో మాయం కాబోతున్నాయి..వాటి స్థానంలో జుగుప్స, కోపం చోటు చేసుకుంటాయేమో ఎలా భరించడం?" అంటూ ఒక్క క్షణం ఆగి గుండెలనిండా ఊపిరి పీల్చుకుంటూ-

"కరుణాకర్‌గారూ! ధర్మరాజుకున్న పాచికలాట అనే వ్యసనం వల్ల కురుక్షేత్ర యుద్ధం వచ్చిందంటారు. బ్రహ్మనాయునికున్న కోడిపందాలాట అనే వ్యసనం వల్ల పల్నాటి యుద్ధం వచ్చిందంటారు. ఇప్పుడే యుద్ధం రాబోతున్నదో" అంది మాలిని.

దానికి పొడిగింపుగా నేనూ అన్నాను. "సారంగధరుడు పావురాలాట అనే వ్యసనం వల్లే చిత్రాంగద మేడలోకి వెళ్ళి అపవాదును కొని తెచ్చుకుని 'కరచరణాలు నరికేసే' శిక్షకు గురయ్యాడట తండ్రిచే.. ఇప్పుడు నా మిత్రుడు నాకేం శిక్ష విధించనున్నాడో!"

"అన్నీ తెలిసే మనం తప్పులు చేస్తాం..ఎందుకనండీ! స్వయంగా అనుభవంలోకి వచ్చేవరకూ మనకు తోచదు..కదూ!" అని మాలిని మళ్ళీ వెంటనే "ఇంక ఫోన్ పెట్టేస్తానండీ..మావారు కాల్ చేస్తే ఇంతసేపూ ఫోన్ ఎంగేజ్ వస్తున్నందుకు మరోలా అనుకునే అవకాశం ఉంది. ఒక అనుమానం పది అనుమానాలకు దారితీస్తుంది. మనం మాట్లాడుకుంటోంది ఒక 'సమస్య'ను గురించే అయినా అనుమాన బీజం మనసులో లోతుగా నాటబడిన వాడికి సమస్యను గురించిన చర్చ కూడా సరస సంభాషణ లాగే అనిపిస్తుంది" అంటూ ఫోన్ పెట్టేసింది మాలిని.

ooo

యుగంధర్ ఊరి నుంచి అప్పుడే వచ్చాడట! వస్తూనే నాకు ఫోన్ చేసాడు..వెంటనే రమ్మని.

నాకు గుండె ఆగిపోయినంత పనయింది. ఇంకాసేపట్లో ఏదో పెద్ద తుపాను, వరద బీభత్సం రాబోతున్నట్లుగా అనిపించింది. వస్తూనే 'రమ్మని' ఆర్డర్ వేస్తున్నాడంటే బాగా కోపంగా ఉన్నాడని అర్థం. మాలినిని ఎన్ని మాటలన్నాడో, ఎంత కోపం చేసాడో? ఛ! ఛ! ఇంత వింత పరిస్థితిని, క్లిష్ట పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని జీవితంలో ఏనాడూ నేను అనుకోలేదు. ఇప్పుడు ఏం చేయబోతున్నాడు యుగంధర్? నన్ను, మాలినిని ఎదురెదురుగా నిలబెట్టి కడిగేస్తాడా? జీవితంలో ఇంకెప్పుడూ నీ ముఖం నాకు చూపించకు అని ఛీత్కరిస్తాడా? అంతకన్నా అవమానం ఇంకేముంటుంది ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వున్న నాలాంటి పురుషునికి? ప్రాణం విలవిలలాడిపోయింది నాకు! పిల్చాక వెళ్ళక తప్పదు గనుక గుండె చేతిలో పట్టుకుని, మనసు బిగపట్టుకుని 'ఏదయితే అదవుతుంది' అనే తెగింపుతో బయల్దేరాను.

కానీ-నేను అనుకున్నదొకటి అక్కడ జరిగింది మరొకటి!

కోపంతో ఊగిపోతూ ఉంటాడనుకున్న యుగంధర్ నేను గుమ్మంలోకి అడుగుపెట్టగానే చటుక్కున లేచి ఎదురుగా వచ్చి నా రెండు చేతులూ పట్టుకుని "సారీరా కరుణాకర్! ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ" అన్నాడు.

అవాక్కయ్యా నేను. "ఎందుకు?" అన్నాను అయోమయంగా ముఖంపెట్టి.

"చెబుతాను కూర్చో" అని నన్ను సోఫాలో కూర్చోబెట్టి "ఆరోజు హడావుడిగా అలా ఊరెళ్ళిపోయానా...ఈ నాలుగు రోజులూ నాకు మెంటల్ పీస్ లేదంటే నమ్ము! నిజానికి నాకు ఊరెళ్ళే పని ఉన్నా నిన్ను, మాలినిని అలా అంత సన్నిహితంగా, మా బెడ్ రూమ్‌లో కార్డ్స్ ఆడుతూ చూసేసరికి నాలో సహనం, మంచితనం చచ్చిపోయి అనుమాన భూతంతో నిర్ణీత సమయంకన్నా ముందే దూకుడుగా వెళ్ళిపోయాను. మూడు రోజులు కోపంతో, ద్వేషంతో, ఆవేశంతో ఉద్రిక్తపరిస్థితిని ఎదుర్కొన్నాను. ఆ తరువాత నాలుగోరోజు నాలో ఏదో మూల ఇంకా కొంచెం మిగిలివున్న వివేకం మేల్కొని 'నువ్వేనా ఇలా ప్రవర్తిస్తోంది?' అంటూ నన్ను నిలదీసి అడిగింది. నా భార్య సోషల్ లేడీ అని నాకు తెల్సు. పేకాట పిచ్చి మనిషనీ లేడీస్ క్లబ్బుల్లో గంటల తరబడి ఆ ఆటలో పడి ఇల్లు మర్చిపోయేదనీ తెల్సు. నా స్నేహితుడివయిన నీకు నేనే ఎన్నోసార్లు డ్రింక్ ఆఫర్ చేసాను. ఒకసారి తాగుడుకు అలవాటుపడిన వాడు అది కంటపడగానే వివేకం మరచిపోతాడనీ..ఉచితానుచితాలు సమయ సందర్భాలు మర్చిపోతాడని నా స్వానుభవం కూడా నాకు ఎన్నోసార్లు చెప్పింది. అన్నీ తెలిసి నేనేంటి ఇలా నా భార్య శీలాన్ని నా మిత్రుని వ్యక్తిత్వాన్ని శంకించాను? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. 'వ్యసనం' మంచిది కాదు-కానీ నా భార్య, నా మిత్రుడూ ఇద్దరూ మంచి వాళ్ళే! అన్న నిశ్చయానికి రాగానే ఇంటికొచ్చి మాలినికి, నీకు క్షమాపణలు చెప్పేవరకు నా మనసాగలేదు" అన్నాడు యుగంధర్.

అంతకుముందే వచ్చి భర్త వెనుక నిల్చున్న మాలిని "కరుణాకర్‌గారూ..ఇప్పటికి ఈ గండం గడిచింది..ఇలాంటి గండాలు మళ్ళీ మళ్ళీ రాకుండా ఉండాలంటే నేను తక్షణమే నా పేకాట వ్యసనాన్ని మానేయాలి. ఇంకోసారి క్లబ్బులకెళ్ళను. ఇల్లు, మావారు ఇదే నా లోకం" అంది.

"అయితే నేనూ, యుగంధర్ కూడా ఈరోజు నుంచి డ్రింక్ మానేస్తున్నాం" అన్నాను నేను.

ముందు ఇబ్బందిగా ముఖం పెట్టి తర్వాత 'ఓ!కే!' అనేసాడు యుగంధర్.

